ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 204 | పేజీలు: 4 | వెల: రూ.3/- | మంగళవారం 4 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

# ఘోర రోడ్డు ప్రమాదం



## ఆర్టీసి బస్సును ఢీకొన్న కంకర టిప్పర్

## 19 మంది మృతి



**రంగారెడ్డి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. తాండూరు డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న లారీ ఒక్కసారిగా ఢీకొట్టింది. చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. బస్సుపై కంకర లోడు పడటం కారణంగా పలువురు ప్రయాణికులు దానికింద కూరుకుపోయారు. ఈ ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద ఘటన జరిగిన సమయంలో ప్రయాణికుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతమంతా హృదయ విదారకంగా మారింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలను చేపట్టారు. కంకరలో కూరుకుపోయిన ప్రయాణికులను బయటకు తీస్తున్నారు. క్షతగాత్రులను చేవెళ్ల గవర్నమెంట్ హాస్పిటల్‌కు తరలించారు. ఆర్టీసీ బస్సు తాండూరు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. ఆ సమయంలో బస్సులో సుమారు 72 మంది ప్రయాణికులు ఉన్నట్లుగా ప్రాథమిక సమాచారం. వీరిలో ఎక్కువగా విద్యార్థులు, ఉద్యోగులు ఉన్నట్లుగా తెలుస్తోంది. విద్యార్థులు హైదరాబాద్ లోని పలు కాలేజీల్లో చదువుతున్నట్లుగా సమాచారం. ఆదివారం సెలవు కావడంతో ..మిగతా 2లో





## ముగ్గురు అక్కాచెల్లెళ్ల దుర్మరణం

రంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం ఓ కుటుంబంలో అంతులేని విషాదం నింపింది. వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఎల్లయ్య గౌడ్ ముగ్గురు కుమార్తెలు ఈ ప్రమాదంలో మృతిచెందారు. అక్కాచెల్లెళ్లు తనూష, సాయి ప్రియ, నందిని మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. హైదరాబాద్‌లోని కోఠి మహిళా కళాశాలలో చదువుతున్న ముగ్గురూ.. గత నెల 15న జరిగిన ఓ పెళ్లివేడుకలో సందడిగా గడిపారు. తల్లిదండ్రులతో పాటు బంధువులు ఘటనాస్థలికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. ఎల్లయ్యగౌడ్ డ్రైవర్‌గా పనిచేస్తూ పిల్లల్ని చదివించారు. ఆయనకు నలుగురు కుమార్తెలు. ఒక కుమార్తెకు వివాహం కాగా.. మిగిలిన ముగ్గురు కుమార్తెలు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో విగత జీవులుగా మారడంతో ఆ కుటుంబం, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు.



# కేటీఆర్ రోడ్డు షో

### సునీతకు కేసీఆర్, కేటీఆర్, విష్ణు అండగా ఉన్నారని వ్యాఖ్య

### కాంగ్రెస్ గూండాగిరి చేస్తే అరగంటలో మీ ముందు ఉంటామని హామీ



**హైదరాబాద్,నవంబరు3 (ప్రభాత ఉదయం):** "హిట్లర్ వంటి పెద్ద పెద్దవారే చరిత్రలో కలిసిపోయారు, ఇక నువ్వెంత రేవంత్ రెడ్డి, నీ బ్రతుకెంత!" అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బోరబండలో రోడ్ షో నిర్వహించిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లికి వచ్చిన బుల్డోజర్ రేపు జుబ్లీహిల్స్‌కు రాకుండా ఉండాలంటే మాగంటి సునీతను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

మాగంటి సునీత ఒక ఆడపిల్ల అని, ఆమె కష్టమొచ్చి చెప్పుకుంటే, బయటకు వస్తుందా అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారని, కానీ ఆమెకు తామంతా అండగా ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్, విష్ణువర్ధన్ రెడ్డి, తాను ఆమెకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. పక్కనే తెలంగాణ భవన్ ఉందని, అర్ధరాత్రి ఫోన్ చేసినా అర్ధగంటలో మీ ముందు ఉంటామని, కాంగ్రెస్ నాయకులు వచ్చి గూండాగిరి చేస్తే గల్లా పట్టి నిలదీస్తామని కేటీఆర్ హెచ్చరించారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఓటు వేయకుంటే పథకాలు రద్దు చేస్తామని రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని, అది రేవంత్ రెడ్డి సొంత ..మిగతా 2లో



### ఆదిలాబాద్ విమానాశ్రయంలో
# పురోగతి
### 700 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం ఆదేశం

**హైదరాబాద్,నవంబరు3 (ప్రభాత ఉదయం):** ఆదిలాబాద్‌లో విమానాశ్రయం కోసం భూసేకరణకు ప్రభుత్వం అనుమతులు జారీ చేసింది. ఎయిర్ పోర్టు కోసం భూసేకరణ చేయాలని ఆదేశించింది. ఆదిలాబాద్‌లో 700 ఎకరాలు సేకరించాలని కలెక్టర్‌ను ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ప్రభుత్వం ఆమోదించింది. కేంద్రవిమాన యాన సంస్థ కూడా మొగ్గుచూపింది. రాష్ట్రంలోని వరంగల్, ఆదిలాబాద్‌లలో బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను రానున్న రెండేళ్లలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే.

## రాజకీయ దురుద్దేశంతోనే
# ఎస్ఎల్‌బిసి పడావు



### కమీషన్లు రావనే ప్రాజెక్టుపై కెసిఆర్ అశ్రద్ధ

### టన్నెల్ నిర్మాణ పనులపై సిఎం రేవంత్ పరిశీలన

**నాగర్‌కర్నూల్,నవంబర్3 (ప్రభాత ఉదయం):**

రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి ..మిగతా 2లో



## బాహుబలి ప్రయోగంతో ఇస్రో ఘనత

### ఆడబిడ్డలు గెలిచి చూపారు.. వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా

### ఇరువురికి అభినందనలు తెలిపిన మోడీ

**న్యూఢిల్లీ,నవంబరు3 (ప్రభాత ఉదయం):** ప్రైవేట్ రంగంలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా వాతావరణం కల్పించేందుకు రూ.లక్ష కోట్ల నిధిని ఉపయోగించనున్నట్లు ప్రధాని మోడీ తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ ని ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసీసీ ..మిగతా 2లో

# వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించడమే మేనేజ్మెంట్ లక్ష్యం

## విద్యుత్ మెట్రో జోన్ కార్యాలయంలో ఘనంగా విద్యుత్ వినియోగదారుల దినోత్సవం




విద్యుత్ వినియోగదారుల దినోత్సవం లో మాట్లాడుతున్న విద్యుత్ అంబుడ్స్మన్ మహ్మద్ నిజాముద్దీన్




కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

హైదరాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం) విద్యుత్ వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించటమే లక్ష్యంగా టీజీ ఎస్పీడీసీఎల్ యాజమాన్యం ముందుకు వెళు తుందనితెలంగాణ విద్యుత్ అంబుడ్స్మన్ మహ్మద్ నిజాముద్దీన్ అన్నారు. సోమవారం విద్యుత్ మింట్ కాంపౌండ్ లో వినియోగదారుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజల నుండి వస్తున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి జి ఎస్ డీసీఎల్ డైరెక్టర్ (కమర్షియల్) చిలుక మర్రి చక్రపాణి,సి జి ఆర్ ఎఫ్ బి2 చైర్ పర్సన్, మెంబర్ టెక్నికల్ బత్తుల లలిత,సిజిఆర్ఎఫ్ నెంబర్ ఫైనాన్స్ మాత్రు నాయక్ జనవత్ , చీఫ్ ఇంజనీర్ (కమర్షియల్) బిక్షపతి పెరుమళ్ళ,సిజిఆర్ఎఫ్ స్వతంత్ర సభ్యుడు అనిల్ రెడ్డి,వెంకట్, మెట్రో జోన్ చీఫ్ ఇంజనీర్ (ఆపరేషన్) వి ప్రభాకర్, ఎస్ ఈ లు గోపయ్య, వెంకన్న, శ్రీనివాస్,ఆపరేషన్ విభాగం ఎస్ ఏ ఓ లు, ఎస్ ఈ లు, డి ఈ లు, హైడ్ ఆఫ్ మెట్రో జోన్, వినియోగదారులు, ఈ ఆర్ ఓ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ను భారీ మెజారిటీతో గెలిపించాలి

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి బండి రమేష్



కూకట్ పల్లి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం) జూబ్లీహిల్స్ ఓపెన్ ఇక అవినీతికి అభివృద్ధికి మధ్య జరుగుతున్న పోరాటమని గత బిఆర్ఎస్ పాలకులు ఎవరికివారు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి సోమవారం మధురా నగర్ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో అభివృద్ధి వేగంగా జరుగుతుందని దీన్ని కొనసాగించాలంటే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి తప్పనిసరిగా గెలవాలని సూచించారు. పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బాగా చదువుకున్న, సేవా భావం ఉన్న వ్యక్తి అని అలాంటి వ్యక్తిని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. విస్తృతంగా కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్లోళ్ల నాగిరెడ్డి, తూము వేణు, కృష్ణ రాజ్ పుత్, మేకల రమేష్, కుక్కల రమేష్, సతీష్ గౌడ్, ప్రవీణ్ కుమార్, మోయినుద్దిన్, మల్లేష్ గౌడ్, హనుమంతరావు, జమీర్, జమీల సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ రోడ్డు షో

మొదటి పేజీ తరువాయి...

డబ్బుతో ఇస్తున్నారా అని ప్రశ్నించారు. హైడ్రా బాధితులను చూస్తే ప్రతి ఒక్కరి కళ్ల వెంట నీళ్లు వస్తాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో వేలాది మంది పేదల ఇళ్లను కూల్చివేశారని ఆయన మండిపడ్డారు. హైడ్రా అనే రాక్షసి మాయం కావాలంటే కారు గుర్తుకు ఓటేసి సునీతను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.కేసీఆర్ తిరిగి ఈ రాష్ట్రానికి నాయకత్వం వహించాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కరిని కూడా మోసం చేయకుండా విడిచిపెట్టదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ హామీలు ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఇంకా అమలు చేయడం లేదని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకు పేదల ఇళ్లు కూలగొట్టారని ఆయన ఆరోపించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

ఇళ్లకు వెళ్లి, నగరానికి తిరిగి వస్తుండగా ఈ విషాద ఘటన జరిగింది. రోడ్డు ప్రమాదంతో హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. చేవెళ్ల-వికారాబాద్ రూట్లో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.ఘటనా స్థలిలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను స్థానిక పోలీసులు రక్షించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్పైకి జేసీబీ ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. సీఐను చేవెళ్ల హాస్పిటల్కు తరలించి చికిత్స అందించారు.

## రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్బిసి పడావు

మొదటి పేజీ తరువాయి...

దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్బీసీ టన్నెల్ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు.ఎస్ఎల్బీసీ టన్నెల్ను పూర్తి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. ఈ ప్రాజెక్టు 1983లో మంజూరైందని, ఇప్పటికీ పూర్తికాకపోవడం బాధాకరమని చెప్పారు. నాగర్కర్నూల్ జిల్లా మన్నేవారిపల్లెలో పర్యటించిన సీఎం.. హెలీ మాగ్నటిక్ సర్వేకు సిద్ధంగా ఉన్న సర్వే హెలికాప్టర్, అధునాతన పరికరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. టన్నెల్ బోర్ మిషన్తో పనులు చేయడం కష్టంగా మారిందని, పనులపై భారత రాష్ట్ర సమితి నాయకులు రాజకీయం చేయడం తగదని అన్నారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. టన్నెల్ పనులు పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. ప్రాజెక్టు మంజూరు చేసినప్పుడు టన్నెల్ పనుల అంచనా విలువ రూ.1,968 కోట్లు. రెండు దశాబ్దాలుగా సాగుతున్న టన్నెల్ పనుల్లో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడేనాటికి 30 కిలోమీటర్ల టన్నెల్ నిర్మాణం పూర్తయింది. కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో మిగతా 10కి.మీ టన్నెల్ పూర్తి చేయలేదు. పెద్దగా కమిషన్లు రావని ఈ ప్రాజెక్టును పక్కకు పెట్టారు. ఏపీలో జగన్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడును విస్తరిస్తుంటే కేసీఆర్ చూస్తూ ఊరుకున్నారు. రూ.2 వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే ఉమ్మడి నల్గొండ జిల్లాలకు నీరు అందేది. ఈ ప్రాజెక్టు పూర్తయితే.. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందనే దురుద్దేశంతో పట్టించుకోలేదు. కృష్ణా నది మీద చేపట్టిన అన్ని ప్రాజెక్టులను కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. గత పదేళ్లలో సాగునీటి ప్రాజెక్టు కాంట్రాక్టర్లకు కేసీఆర్ ప్రభుత్వం రూ.1.86 లక్షల కోట్లు చెల్లించింది. ఆ మొత్తంలో కాళేశ్వరం కాంట్రాక్టర్లకే రూ.1.06 లక్షల కోట్లు చెల్లించారు. గత పదేళ్లలో ఏపీ ప్రభుత్వం కృష్ణా నదిపై ఎన్నో ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసింది. తెలంగాణలో మాత్రం కేసీఆర్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టులు పూర్తి చేయలేదని రేవంత్రెడ్డి అన్నారు.గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమిషన్లు రావని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్రావు ఎస్ఎల్బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు.



## జలమండలిలో 14 మంది ఉద్యోగులు పదవీ విరమణ

ఖైరతాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం) జలమండలిలో 14 మంది ఉద్యోగులు పదవీ విరమణ పొందారు. బోర్డులో వివిధ స్థాయుల్లో పని చేస్తూ రిటైర్ అయిన వీరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాల్ని చెక్కు రూపంలో అందజేశారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో నాణ్యమైన సమయం గడపాలని, జీవితం సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పర్సనల్ డైరెక్టర్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, పీ అండ్ ఏ సీజీఎం సురేష్, జీఎం సరస్వతి, రిటైర్ అయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డిని గెలిపించండి

### బిజెపి రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ గోద పాండుయాదవ్

### ఇంటింటికి ప్రచారం చేసిన పాండు యాదవ్

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ గెలుపు ఖాయం



జూబ్లీహిల్స్, నవంబర్03 (ప్రభాత ఉదయం)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గెలుపు తథ్యమని రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు గోద పాండుయాదవ్ అన్నారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా...దీపక్ రెడ్డికి మద్దతుగా ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఆదివారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయం కోసం రెహమాత్ నగర్ డివిజన్168 బూత్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గోద పాండుయాదవ్ మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు ప్రజల ఆశలతో ఆడుకుంటున్నాయని మండిపడ్డారు.ఈ ఎన్నికలో బిజెపి గెలుపు తథ్యమన్నారు.దేశంలో మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు బిజెపిని ఆదరిస్తారని,బిజెపి అభ్యర్థి జూబ్లీహిల్స్ లో ఘనవిజయం సాధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో అంబర్ పేట్ కోఆర్డినేటర్ వెంకట్ స్వామిగౌడ్,కోఆర్డినేటర్,రెహమాత్ నగర్ కోఆర్డినేటర్ సబరీత్ సింగ్.కిరణ్,బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## జూకల్ మాజీ సర్పంచ్ వేణురెడ్డికి నివాళులర్పించిన మాజీ సబితాఇంద్రారెడ్డి,కార్తీక్ రెడ్డి,లు

శంషాబాద్,నవంబర్03(ప్రభాత ఉదయం) జూకల్ మాజీ సర్పంచ్ వేణురెడ్డి మృతి బాధకరమని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,లు అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మండలం జూకల్ గ్రామ మాజీ సర్పంచ్,స్వర్గీయ ఇంద్రారెడ్డి అభిమాని ఏ.వేణురెడ్డి మృతి చెందడంతో ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ...వేణురెడ్డి మరణవార్త దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు.సుదీర్ఘకాలంగా కట్టర్ స్వర్గీయ టైగర్ ఇంద్రారెడ్డి అభిమానిగా మాజీ సర్పంచ్ గా ఆయన చేసిన సేవలను కొనియాడుతూ కన్నీటి పర్యంతమయ్యారు. అదేవిధంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి గుండె ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ.మురళీధర్ రెడ్డి,చక్రధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వేణు రెడ్డి పార్థివ దేహానికి కి నివాళులర్పిస్తున్న సబితా రెడ్డి



వేణు రెడ్డి పాడే మోస్తున్న తోకల శ్రీనివాస్ రెడ్డి



వేణు రెడ్డి పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

## జూకల్ మాజీ సర్పంచి వేణు రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, యువనేత కార్తీక్ రెడ్డి

శంషాబాద్, నవంబర్ 3(ప్రభాత ఉదయం) శంషాబాద్ మండలం జూకల్ గ్రామ మాజీ సర్పంచ్ ఏ. వేణు రెడ్డి మరణ వార్త తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం శాసనసభ్యురాలు పి సబితా ఇంద్రారెడ్డి, యువ నేత కార్తీక్ రెడ్డి లో సోమవారం ఆయన స్వగృహానికి వెళ్లి పార్టీవ దేహానికి నివాళులర్పించారు. వేణు రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధి కోసం ప్రజల హితం కోసం వేణు రెడ్డి చేసిన సేవలు ఎనలేనివి అని కొనియాడారు. వేణు రెడ్డికి నివాళు లర్పించిన వారిలో శంషాబాద్ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ. మురళీధర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి లు ఉన్నారు.

### జూకల్ మాజీ సర్పంచ్ ఏనుగు వేణురెడ్డికి నివాళులర్పించిన తోకల శ్రీనివాస్ రెడ్డి

జూకల్ మాజీ సర్పంచ్ ఏనుగు వేణురెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.జూకల్ మాజీ సర్పంచ్ ఏనుగు వేణురెడ్డి మృతి చెందడంతో ఆయన భౌతిక కాయానికి తోకల శ్రీనివాస్ రెడ్డి,చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిలతో కలిసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...జూకల్ మాజీ సర్పంచ్ ఏనుగు వేణురెడ్డి మృతి పార్టీకి తీరని లోటని అన్నారు.ఆయన మేధాశక్తి,దయాగుణం,వారి రాజకీయ అనుభవం,వారి మంచితనం మరువలేనిదని,ఒక గొప్పో మనిషిని కోల్పోయామని,ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.

## బాహుబలి ప్రయోగంతో ఇస్రో ఘనత

మొదటి పేజీ తరువాయి...

వన్డే వరల్డ్ కప్ సాధించిన భారత జట్టును, బాహుబలి రాకెట్ను విజయవంతంగా నింగిలోకి పంపిన భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోను ఆయన అభినందించారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమం సైన్స్కు సంబంధించిందని.. కానీ తొలుత క్రికెట్లో భారత్ సాధించిన అద్భుతమైన విజయం గురించి మాట్లాడుతున్నానన్నారు. భారత మొత్తం తమ జట్టు సాధించిన విషయంతో సంతోషంగా ఉందని.. మహిళల జట్టు తొలి ప్రపంచకప్ని సాధించిందని.. ఇందుకు తాను మహిళా జట్టును హృదయపూర్వకంగా అభినందిస్తున్నాన్నారు. విజయాన్ని చూసి గర్విస్తున్నానని.. ఈ విజయం దేశంలోని కోట్లాది మంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.ఆ తర్వాత భారీ ఉపగ్రహాన్ని అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించినందుకు ఇస్రోను అభినందించారు. నిన్న భారత్ శాస్త్ర సాంకేతిక రంగంలో జెండా ఎగురవేసిందని.. శాస్త్రవేత్తలు అత్యంత బరువైన కమ్యూనికేషన్ శాటిలైట్ను విజయవంతంగా ప్రయోగించారన్నారు. ఈ మిషన్, ఇస్రోతో సంబంధం ఉ?న శాస్త్రవేత్తలందరినీ తాను అభినందిస్తున్నానన్నారు. రూ.లక్ష కోట్ల నిధి ప్రైవేట్రంగంలో పరిశోధనలను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ రోజు శాస్త్ర సాంకేతిక ప్రపంచంలో కూడా గొప్పరోజని.. 21వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు కలిసి కొత్తతరం శాస్త్ర సాంకేతిక రంగాలకు మార్గదర్శకత్వం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధన అభివృద్ధి ఆవిష్కరణ పథకాన్ని ప్రారంభించామని.. దానికి రూ.లక్ష కోట్ల నిధిని కేటాయించామన్నారు. 'రూ.లక్ష కోట్లు మోదీ వద్దే ఉంటుందని మీరు అనుకోవచ్చు. అందుకే మీరు చప్పట్లు కొట్టడం లేదు. ఈ లక్ష కోట్లు మీ కోసం అంటూ శాస్త్రవేత్తలను ఉద్దేశించి అన్నారు. ఇది మీ సామర్థ్యాలను పెంపొందించడానికి. ఇది మీ కోసం కొత్త అవకాశాలను తెరవడానికి. ప్రైవేట్ రంగంలో కూడా పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడమే మా ప్రయత్నం' అని పేర్కొన్నారు. భారతదేశం హై రిస్క్, అధిక ప్రభావ పరిశోధన ప్రాజెక్టులకు మద్దతు ఇస్తోందని ప్రధాని తెలిపారు. ఈ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను సైన్స్ అండ్ టెక్నాలజీకి శక్తి కేంద్రంగా ఎదగడానికి ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. దేశంలో ఆధునిక ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను పెంపొందించడానికి తమ ప్రభుత్వం గణనీయమైన సంస్కరణలను చేపట్టిందన్నారు. ఒక దశాబ్దంలో పరిశోధన వ్యయం రెట్టింపు అయ్యిందని.. మా ప్రభుత్వం ఆర్థిక నియంత్రణ, సముపార్జన విధానంలో గణనీయమైన సంస్కరణలు చేసిందని చెప్పారు.ఇది భారత్ ఆవిష్కరణ పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ప్రధాన మంత్రి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాలలో పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, వృద్ధి-అభివృద్ధికి కొత్త అవకాశాలను సృష్టించడానికి ప్రభుత్వం అనుసంధాన్ రీసెర్చ్ ఫౌండేషన్ను స్థాపించిందని తెలిపారు. దశాబ్దం కిందట భారత్లో మహిళలు దాఖలు చేసే పేటెంట్ల సంఖ్య ఏటా వంద కంటే తక్కువగా ఉండేదని.. ప్రస్తుతం ఈ సంఖ్య 5వేలకు పెరిగిందన్నారు. భారత్లో విద్యను అభ్యసిస్తున్న వారిలో 43శాతం మంది మహిళలు ఉన్నారని.. ఇది ప్రపంచ సగటు కంటే చాలా ఎక్కువ అని ప్రధాని వివరించారు.

# కొడకండ్ల, పాలకుర్తి మండలంలో కలెక్టర్ పర్యటన

**దెబ్బతిన్న ప్రతి పంటను సర్వే చేయాలి.. పక్కగా పంట నష్టం నమోదు**

**రైతులు అధైర్య పడొద్దు .. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03(ప్రభాత ఉదయం): జిల్లా లో మొంథా తుఫాన్ వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకి దెబ్బతిన్న పంటలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. కొడకండ్ల మండలం నర్సింగ పురం, ఏడు నూతల, పాలకుర్తి మండలం ముత్తారం గ్రామంలో దెబ్బతిన్న వరి,పత్తి,టమాట పంటలను కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, నష్టపోయిన రైతులను ఆదుకునేలా క్షేత్రస్థాయిలో అధికారులు పని చేయాలన్నారు.వర్షాలకు



వరి పంట నష్టాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

దెబ్బ తిన్న పంటలను.. రైతు భరోసా అప్ ద్వారా పంట నష్ట నమోదు ను పక్కాగా చేయాలన్నారు.వీలైనంత త్వరగా పంట నష్టం నమోదు పూర్తి కావలన్నారు.మళ్ళీ తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో రైతులు, కోత కి వచ్చిన దాన్యాన్ని, త్వరగా కొనుగోలు కేంద్రాలకి తరలించాలన్నారు.పూర్తిగా తడిచి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం వద్దకు కాకుండా..నేరుగా బాయిల్డ్ మిల్లుకు తరలించాలి అని పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ సిబ్బంది, వరి ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులను, వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.నర్సింగ పురం గ్రామం లోని తిరుమల రైస్ మిల్లు ను కలెక్టర్ సందర్శించి, ఎటువంటి తరుగు, కోత లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైస్ మిల్లు నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు.చివరగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందర్శించి, తేమ వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసి.. ట్యాగ్ చేసిన రైస్ మిల్ లకు తరలించాలని... ప్రతీ కేంద్రం లో సరిపడా టార్పాలిన్ లను అందుబాటులో పెట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, మండల వ్యవసాయ, విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక లోక్ అదాలత్‌ను ఉపయోగించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03(ప్రభాత ఉదయం): జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ప్రత్యేక లోక్ అదాలత్ గురించి జిల్లా కోర్టు న్యాయవాదులతో సమావేశము ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి ప్రతిమ న్యాయవాదులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ నవంబర్ 15 న జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో మీ వద్ద ఉన్న సివిల్, మ్యాట్రిమోనియల్, మోటార్ యాక్సిడెంట్, చెక్ బౌన్స్ మరియు ఇతర రాజి పడ తగ్గ క్రిమినల్ కేసులు పరిష్కారం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. మీ దగ్గర ఉన్న కేసులు లో ఇరుపక్షాలు రాజీ పడేటట్లు చేసి పరిష్కార దిశలో ఎక్కువ మొత్తంలో లోకదాలతో పరిష్కారము అయ్యేటట్లు చూడాలి అని తెలియజేశారు. తదుపరి జనగామ జిల్లాలోని ప్రజలను ఉద్దేశిస్తూ ఈ అవకాశాన్ని కోర్టులో పెండింగ్ ఉన్న కేసులలో ఉన్న కక్ష దారులు అందరూ ఈనెల 15వ తారీకు జరుగు ప్రత్యేక లోక్ అదాలత్ ను ఉపయోగించుకోవాలని తెలియజేశారు . ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ తో పాటు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.శశి అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కె. సందీప, బార్




న్యాయవాదులతో సమావేశం నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ

అసోసియేషన్ అధ్యక్షుడు దండ బోయిన హరిప్రసాద్ యాదవ్, సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



# బ్రిడ్జిల సాధన కమిటీ ఆధ్వర్యంలో గాడిదకు మంత్రుల ఫోటో కట్టి ఊరేగింపు

**గానుగుపహాడ్, చీటకోడూరు వంతెనల నిర్మాణాలను చేపట్టాలి**

**బ్రిడ్జిల సాధన కమిటీ అధ్యక్షుడు యాసారపు కరుణాకర్**

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 03 (ప్రభాత ఉదయం) : గానుగుపహాడ్, చీటకోడూరు గ్రామాలలో ఉన్న రోడ్లపై బ్రిడ్జీలు నిర్మించాలని గాడిదకు మంత్రుల ఫోటో కట్టి ఊరేగించిన బ్రిడ్జిల సాధన కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జనగామ పట్టణంలో బ్రిడ్జిల సాధన సమితి ఆధ్వర్యంలో వినూత్నంగా గాడిదకు మంత్రుల ఫోటో లు వేసి ఊరేగించి కలెక్టర్ కార్యాలయం వద్ద బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్, కమిటీ ఉపాధ్యక్షుడు బాల్నే ఉమాపతి గౌడ్ శీర్షాసనం వేసి నిరసన తెలియచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలోని గానుగుపహాడ్, చీటకోడూర్ గ్రామాలలో ప్రధాన రహదారులపై హై లెవెల్ వంతెనలు నిర్మించా లని గానుగుపహాడ్, చీటకోడూరు బ్రిడ్జిల సాధన కమిటీ అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి అధికారులకు, స్థానిక ఎంఎల్ఏ, డిసిసి అధ్యక్షుడు, మంత్రులకు వినతి పత్రాలు ఎన్ని ఇచ్చినా బ్రిడ్జిల నిర్మాణం చేపట్టలేదని ఆందోళన వ్యక్తం చేశారు. 21 రోజుల పాటు జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహించామని, అయినా ప్రభుత్వం స్పందించకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మొంథా తుఫాన్ వల్ల ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గానుగుపహాడ్ రెవిన్యూ పరిధిలో జనగామ - హుస్నాబాద్ రోడ్డు పై తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు బ్రిడ్జి కొట్టుకుపోయింద న్నారు. చీటకోడూర్ గ్రామ రోడ్డులో ఉన్న వాగుపై లో లెవెల్ వంతెన ఒక పక్క మొత్తం కూలి పోయింద న్నారు. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నా.. అధికారులు, నాయకులు పట్టించు కోకపోవడం లేదన్నారు. ఇటీవల గానుగుపహాడ్ వద్ద ఉన్న అసంపూర్తిగా ఉన్న వంతెన వద్ద కారు పడిపో యిందని కొందరికి ప్రాణాపాయం తప్పింద న్నారు. మరో సారి ముడి ఇనుము సరుకుతో వెళుతున్న లారీ వాగులో పడిపోయాయని ఎన్ని ప్రమాదాలు జరుగుతున్నా ఎన్ని సార్లు తాత్కాలిక రోడ్డు కొట్టుకు పోయినా ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ప్రయాణాలు చేయడం తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. ఈ నిరసన కార్యక్రమం సందర్బంగా పోలీస్ వాళ్ళు వచ్చి గాడిద మీద ఉన్న మంత్రుల ఫొటోలు చింపి గాడిదను అక్కడ నుండి వెళ్లగొట్టారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేశ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో గుగులోత్ శ్రీను, రావుల రఘు, ఎలబోయిన రాజు, కర్ల యెలెందర్ రెడ్డి, గోసుల శ్రీనివాస్, గొంగళ్ళ కుమార్, యూత్ సభ్యులైన గడ్డం హరీష్, గొల్లూరి మహేష్, జోగు శివ, బొట్ల శివ, బొట్ల శ్రీకాంత్, జేరిపోతుల కార్తీక్, బొట్ల ప్రవీణ్, జోగు మధు, తాండ్ర జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



నష్టపోయిన గొర్రెల కాపరి చంద్రయ్య కు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# గొర్రె కాపర్లకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**ఎమ్మెల్యే జిఎంఆర్**

కొత్తకోట నవంబర్ 3 (ప్రభాత ఉదయం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సీఎం గొర్రెల కాపరులకు, రైతులు కష్టకాలంలో ఉన్నప్పుడు వారిని ఆదుకొని, నష్టాన్ని తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రానికి చెందిన రైతు ఆర్. చంద్రయ్య యాదవ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.1.50 లక్షల చెక్కును ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొత్తకోట మండలానికి చెందిన గొర్రెల కాపరి చంద్రయ్య యాదవ్ అనే రైతుకు సంబంధించిన 13 గొర్రె పొట్టేలు ఆగస్టు 7న, గులకల మందు తినడంతో దురదృష్టవశాత్తు చనిపోయాయని. ఆ రైతు తనను ఆదుకోవాలని వినతి పత్రం ద్వారా కోరడంతో దాని పరిగణలోకి తీసుకొని రాష్ట్ర మంత్రి ద్వారా ప్రభుత్వం తరపున సదరు రైతుకు రూ.1.50 లక్షల సీఎంఆర్ ఎఫ్ మంజూరు చేయించి చెక్కును అందజేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, సి. డి.సి మాజీ చైర్మన్ మూలమల్ల చంద్ర శేఖర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వేముల హరీష్ కుమార్ రెడ్డి, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వినియోగదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్ ఈ శ్రీరామ్ మోహన్

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

**ఎస్ ఈ శ్రీరామ్మోహన్**

శంషాబాద్, నవంబర్ 3 (ప్రభాత ఉదయం) రోజురోజుకు పెరుగుతున్న జనాభా విద్యుత్ డిమాండ్కు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించడానికి టీజీ ఎస్పీడీసీఎల్ యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకుంటుందని రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్మోహన్ అన్నారు. సోమవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని శంషాబాద్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం ఆవరణలో వినియోగదారుల నుంచి సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ ఇ శ్రీరామ్ మోహన్ మాట్లాడుతూ... విద్యుత్ వినియోగదారులు తమ ప్రాంతాలలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటారన్నారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ అందించేందుకు కృషి చేస్తుందన్నారు. సకాలంలో బిల్లులు చెల్లించి సంస్థ అభ్యున్నతికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డివిజన్ డి ఈ చంద్రశేఖర్, శంషాబాద్ విద్యుత్ సబ్ డివిజన్ ఏ డి ఈ రమేష్, శంషాబాద్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ భాష, షాపూర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వివాహ రిసెప్షన్ వేడుకలకు హాజరైన నాయకులు

కొత్తకోట, నవంబర్ 3(ప్రభాత ఉదయం) కర్నూలు దేవి ఫంక్షన్ హాల్ లో ఉయ్యాలవాడకు చెందిన నితీష్ , నిత్యల వివాహ జరిగింది. సోమవారం జరిగిన నితీష్ , నిత్యల వివాహ రిసెప్షన్ వేడుకలకు కొత్తకోట మండలం రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ భీంరెడ్డి హాజరయ్యారు. ఈ వేడుకలో నిర్జూర్ సత్యం రెడ్డి, మాజీ కో ఆపరేటివ్ డైరెక్టర్ చక్రవర్దన్ రెడ్డి, జయసింహ రెడ్డి, పరిమళ, మధుసుధన్ రెడ్డి, శిరీష, సత్యనారాయణ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ,మహేశ్వరి పాల్గొన్నారు. పెళ్లి కొడుకు తల్లి దండ్రులు భాస్కర్ రెడ్డి, లలిత అతిథులకు స్వాగతం పలికారు.

# స్నేహితుడి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు






గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్3(ప్రభాత ఉదయం)స్నేహితుడి జ్ఞాపకార్థం తోటి స్నేహితులు ఆధ్వర్యంలో సోమవారం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు.గద్వాల కు చెందిన ఐడీబీఐ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆర్. స్వరూప్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మిత్ర బృందం గద్వాల జిల్లా ప్రభుత్వ అసుపత్రిలో బాలింతలకు మరియు రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణి చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో రోగుల కుటుంబ సభ్యులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్కార్ స్కూల్, ఎర్రవల్లి సరస్వతి స్కూల్ కరస్పాండెడ్ వి. గోవర్ధన్ రెడ్డి , కేటిదొడ్డి మండలం కాంగ్రెస్ నాయకులు తిమ్మారెడ్డి , మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ వెంకట కృష్ణారెడ్డి , అసిస్టెంట్ ఇంజనీర్ అనిల్ కుమార్ రెడ్డి, రాజేశ్వరి ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ రామిరెడ్డి, సయ్యద్ అహ్మద్, ఆన్సర్ అహ్మద్ మరియు పారిజాత కిరాణం రవికుమార్, చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**వార్డు మాజీ కౌన్సిలర్, బిజెపి నాయకులు కొమ్ము భరత్ భూషణ్**

కొత్తకోట నవంబర్3( ప్రభాత ఉదయం) ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని వార్డు మాజీ కౌన్సిలర్ , బిజెపి నాయకులు కొమ్ము భరత్ భూషణ్ మున్సిపల్ కమిషనర్ ను కోరారు.కొత్తకోట మున్సిపల్ పరిధి లోని 11వ వార్డు లో పలు సమస్యల పై పట్టణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా వార్డు మాజీ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ మాట్లాడుతూ...గత అనేక నెలలుగా హై మాస్ లైట్స్ వెలగడం లేదని వాటిని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని కోరారు . అలాగే గట్టు యాదవ్ ఇంటి వెనకాల గల మురుగు కాలువను బాగు చేయాలని. ఎస్సీ స్మశానవాటికలో లైట్లు పునరుద్ధరించాలని. కొత్తూరు బాటకు వేసిన సిసి రోడ్డును ఉడ్చాలని సిసి రోడ్డు పైన స్పీడ్ బ్రేకర్లు అమర్చాలని కోరడం జరిగిందని జిల్లా బిజెపి పార్టీ ఉపాధ్యక్షులు, వార్డు మాజీ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం. వెంకటేష్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.




మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి మాజీ కౌన్సిలర్ కొమ్ము భరత్ భూషణ్

# ఉత్సాహంగా సాగిన పోలీస్, ప్రెస్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్





**క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు.**

**విజేతగా నిలిచిన పోలీస్ టీం**

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 3(ప్రభాత ఉదయం) జోగుళాంబ గద్వాల జిల్లా ఫరేడ్ గ్రౌండ్ లో సోమవారం జిల్లా పోలీస్ టీం వర్సెస్ ప్రెస్ టీం ల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్ ఉత్సాహంగా సాగింది. పోలీస్ పరేడ్ మైదానంలో పోలీస్ వర్సెస్ ప్రెస్ మధ్య నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ను జిల్లా కలెక్టర్ బి ఎం. సంతోష్, జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ప్రారంభించారు. మొదటగా జిల్లా ఎస్పీ టాస్ వేయగా.. టాస్ గెలిచిన జిల్లా ప్రెస్ జట్టు మొదటగా బ్యాటింగ్ చేపట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన జట్టు నిర్ణీత 12 ఓవర్లకు 63 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన పోలీస్ జట్టు 8.5 ఓవర్లలో 64 పరుగులు చేయడం తో విజయం సాధించింది. అనంతరం విజేత,రన్నర్ జట్టులకు ట్రోఫీ లను ,జట్టు సబ్యులకు మెమెంటోలు, “బెస్ట్ బ్యాట్స్‌మన్”, “బెస్ట్ బౌలర్”, “మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్” అవార్డులు ఎస్పీ అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... “పోలీసులు మరియు మీడియా సమాజానికి రెండు ముఖ్యమైన వర్గాలు అని . మీడియా పోలీసులు సమాజంలో ఒకే లక్ష్యంతో పనిచేస్తారు అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి కోఆర్డినేషన్ ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ కండెక్ట్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపు తో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రవి, గద్వాల్ సి ఐ శ్రీను, అలంపూర్ సి ఐ రవి బాబు, పి. సి. ఆర్ ఇన్స్పెక్టర్ సంపత్, ఆర్. ఐ వెంకట్, హరీఫ్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో రెండు చోట్ల విద్యుత్ వినియోగదారుల దినోత్సవాలు

రాజేంద్రనగర్, నవంబరు 3 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి లో గల విద్యుత్ డీఈ కార్యాలయం ఫిష్ బిల్డింగ్ వద్ద గల అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం వద్ద సోమవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవాలు నిర్వహించారు. విద్యుత్ వినియోగదారుల దినోత్సవం లో వినతి పత్రాలు తీసుకున్నారు.

శివరాంపల్లి లోని విద్యుత్ డీఈ కార్యాలయం ఆవరణలో....... సోమవారం జరిగిన విద్యుత్ వినియోగదారుల దినోత్సవం లో రాజేంద్రనగర్ సర్కిల్ విద్యుత్ ఎస్ ఈ శ్రీరామ్మోహన్ పాల్గొని వినియోగదారుల నుంచి వినతి పత్రాలు తీసుకున్నారు. అధికారులు భాధ్యతాయుతంగా క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా 12 మంది వినియోగదారులు వివిధ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డివిజనల్ ఇంజనీర్ చంద్రశేఖర్. అసిస్టెం ట్ అకౌంట్స్ ఆఫీసర్ గోపి నాగమణి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఈశ్వర్ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్లు గాయత్రి, సుధాకర్ బాబు, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




వినియోగ దారుల నుంచి వినతి పత్రాలు తీసుకుంటున్న రాజేంద్రనగర్ సర్కిల్ విద్యుత్ ఎస్ ఈ శ్రీరామ్మోహన్..




సమస్యలు తెలుసుకుంటున్న ఏడీఈ సత్యనారాయణ

**సులేమాన్ నగర్ ఫిష్ బిల్డింగ్ వద్ద :**

విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సులేమాన్నగర్ లో గల రాజేంద్రనగర్ విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయం కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో 30 మంది వినియోగదారులు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో అం దజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ విద్యుత్ సబ్ డివిజన్ ఏడీఈ సత్యనారాయణ మాట్లాడుతూ, తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు మల్లేశ్ రాజ్, దుర్గా ప్రసాద్, నవీన్, ఇంచార్జి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.




## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ను భారీ మెజారిటీతో గెలిపించాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి సోమవారం ఎర్రగడ్డ డివిజన్ స్థానిక నాయకులతో కలిసి బూత్ నంబర్ 392 లో సిద్దిపేట నుండి పరిశీలకులుగా వచ్చిన మున్సిపల్ చైర్మన్ రాజ నర్సు, వారి బృందంతో కలిసి బస్తీలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతా గోపినాథ్ కి భారీ మెజారిటీ లో గెలిపియాలని ప్రచారం చేశారు. అనంతరం కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని గుర్తుచేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఎలాంటి లాభాలు లభించలేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు స్పందిస్తూ, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలోనే అభివృద్ధి కొనసాగిందని, తద్వారా వచ్చే ఉపఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి మళ్లీ ఓటు వేయాలని తాము సంకల్పించామని తెలిపారు.




చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ ఎం సంగీత గౌరీశంకర్

## పారిశుధ్య సిబ్బందికి చీరల పంపిణీ

బుద్వేల్, నవంబరు 3 (ప్రభాత ఉదయం): అత్తాపూర్ డివిజన్ సిరిమల్లె గార్డెన్స్ ఫేజ్ లో సోమవారం పారిశుధ్య సిబ్బంది కి చీరలను పంపిణీ చేశారు. శ్రీధర్ లోకందయ్ సహకారం లో జరిగిన ఈ కార్యక్రమంలో 50 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ మోంద్ర సంగీత గౌరీశంకర్ మాట్లాడుతూ, నిత్యం పరిసరాలను శుభ్రం చేస్తు ప్రజల కు ఆరోగ్యాలను పంచుతున్న పారిశుధ్య సిబ్బందికి అండగా నిలవడం సం తోషకరమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం.కొమురయ్య, ప్రశాంత్ నీమ్కర్, అనీష్, దేవిడ్ రాజు, సతీష్ కుమార్, వంశీ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద ఘటన చాలా బాధాకరం: ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్




బుద్వేల్, నవంబరు 3 (ప్రభాత ఉదయం) : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు, టిప్పర్ ఢీ కొన్న ఘోర ప్రమాదంలో 20 మందికి పైగా దుర్మరణం పాలైన ఘటన పై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటు ంబాలకు సంతాపాన్ని ప్రకటించారు. పేదలు బస్సుల్లో ప్రయాణిస్తారని టిప్పర్ ఢీ కొనడం ద్వారా నిరుపేదలు మరణించారని, వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు.

## చేవెళ్ల మీర్జాపురం మృతుల కుటుంబాలకు రూ. 5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియ చెల్లించాలి

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



బుద్వేల్, నవంబరు 3 (ప్రభాత ఉదయం) : చేవెళ్ల మీర్జాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 5లక్షల చొప్పున ఎక్స్రేషియా చెల్లించాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ రోడ్డు ప్రమాదం జరుగడం చాలా బాధాకరమన్నారు. ఈ సంఘటన పై ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరుగకుండ ఉండటానికి కావాల్సిన చర్యలు తీసుకోవాలన్నారు.



## అయ్యప్ప స్వామి కృప ప్రజలందరిపై ఉండాలి

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, నవంబర్03(ప్రభాత ఉదయం) అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు.సోమవారం అత్తాపూర్ డివిజన్ కు చెందిన అయ్యప్పస్వామి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప పూజకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.నిత్యన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రత్యేక పూజలు చేసి అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ చేయడం జరుగుతుందని,ఈ మేరకు అయ్యప్ప భక్తులు నిత్యన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

## చికిత్స పొందుతు గుర్తు తెలియని వృద్ధుడు మృతి



బుద్వేల్, నవంబరు 3 (ప్రభాత ఉదయం) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ వృద్ధుడు ఆదివారం మరణించిన సంఘటన ఇది. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. అక్టోబరు 3వ తేదీన కాటేదాన్ రాంచరణ్ ఆయిల్ మిల్ సమీపంలో 65 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వృద్ధుడు అపస్మారక స్థితిలో పడి ఉండగా, సమాచారం అందుకున్న 108 సిబ్బంది అతన్ని మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. అక్కడి నుంచి ఆయనను చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ఆ వృద్ధుడు ఆదివారం ఉస్మానియా ఆసుపత్రిలో మరనించాడు. అతనికి సంబందించిన వారెవరైన ఉంటే మైలార్దేవుపల్లి పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని పోలీసులు కోరారు. లేదా 8712568052, 9490617459 నెంబర్లలో సంప్రదించవచ్చన్నారు.



## ఇచ్చిన ప్రతి హామీ అమలుపరిచే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

### మంత్రి జూపల్లి కృష్ణారావు

### అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది:టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి, నవంబర్ 3 (ప్రభాత ఉదయం)జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని కోరుతూ ఎర్రగడ్డ కళ్యాణ్ నగర్ లో అపార్ట్మెంట్ లలో తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర డెయిరీ డెవలప్మెంట్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నవంబర్ 11 తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని, విద్యావంతుడు, యువకుడు, స్థానికుడు ఉత్సాహంగా పని చేసే వ్యక్తి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంజర్ల సదా శివాయదవ్, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, బివిఆర్ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, అనూష,రాజ్ కుమార్ గౌడ్, జై సూర్య, నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి, అహ్మద్, పల్లపు వేణు, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, బూత్ కన్వీనర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వనం ఈశ్వర్‌కు ఘనంగా నివాళులు అర్పించిన కుటుంబ సభ్యులు, బంధువులు



బుద్వేల్, నవంబరు 3 (ప్రభాత ఉ దయం) : 10 రోజుల క్రితం గుండె పోటుతో మరణించిన హైదర్ గూడ వాస్తవ్యులు వనం ఈశ్వర్ (59) చిత్ర పటం వద్ద సోమవారం ఆయన వంశస్థులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఘనంగా నివాళులు అర్పించారు. వనం ఈశ్వర్ సతీమణి స్వరూప, కుమార్తెలు ప్రవల్లిక రాణి (స్వీటీ), ప్రణవిక రాణి, నిక్షిత రాణి లకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వనం ఈశ్వర్ పెద్దన్న వనం శ్రీరాములు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఈశ్వర్ సోదరులు వనం సత్తయ్య, వనం శ్రీశైలం, వనం నరసింహ, వనం శంకర్, సోదరీ మణులు అండాలు, లక్ష్మి, యాదమ్మ లతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



మరకత లక్ష్మీ గణపతి దేవాలయంలో రుద్రాభిషేకం చేసిన భక్తులు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) ఆగస్టు 03 ( ప్రభాత ఉదయం ) సోమవారం కార్తీక మాసం రెండవ సోమవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మరకత లక్ష్మి గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. మరకత లక్ష్మీ గణపతి దేవాలయం కానాజీ గూడ లో కార్తీక మాస ఉత్సవాలలో భాగంగా రెండవ సోమవారం ఆదిశంకరాచార్య అర్చిత స్పటిక లింగ రుద్రాభిషేకము చేశారు. ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు సత్యనారాయణ శాస్త్రి భక్తుల చే స్వయంగా అభిషేకాలు చేయించారు. ఈ అభిషేకంలో ఎంతోమంది భక్తులు పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ప్రొఫెసర్ జయశంకర్

# వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు

### రెండు విశ్వవిద్యాలయాలు సంయుక్తంగా నిర్వహించే బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సు అవగాహన ఒప్పందంలో భాగంగా ఈ పర్యటన



ఆస్ట్రేలియా లోని వెస్టన్ సిడ్నీ విశ్వవిద్యాలయం లో అక్కడి అధికారులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంటున్న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు

బుద్వేల్, నవంబరు 3 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లో గల ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య నేతృత్వంలో విశ్వవిద్యాలయ డీన్స్ బృందం ఆస్ట్రేలియా సిడ్నీ లోని వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయాన్ని సోమవారం సందర్శించింది. వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం ఉప కులపతి, ప్రెసిడెంట్ జార్జి విలియం, ఇతర అధికారులతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల బృందం అనేక అంశాలపై విస్తృత చర్చలు జరిపారు. బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సును రెండు విశ్వవిద్యాలయాలు సంయుక్తంగా అందించేందుకు వీలు కల్పించే కీలక ఒప్పందంపై రెండు విశ్వవిద్యాలయాల ఉప కులపతులు సంతకాలు చేశారు. దేశంలోనే తొలిసారిగా అందించే ఈ నాలుగేళ్ల సంయుక్త కోర్సులో విద్యార్థులు మూడేళ్లు రాజేం ద్రనగర్ లోని వ్యవసాయ కళాశాలలోను, మరో ఏడాది సిడ్నీలోని వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం లో విద్యను అభ్యసించే అవకాశం ఈ ఒప్పందం ద్వారా కలుగుతుంది. 40మంది విద్యార్థులు ఏడాది పాటు వెస్టర్న్ సిడీన యూనివర్శిటీ లో చదువుకునే అవకాశాన్ని ఈ ఒప్పందం కల్పించను ందని వర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ఆస్ట్రేలియా నుంచి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అదే విదంగా ఆసక్తి కలిగిన విద్యార్థులు మరో ఏడాది చదివి ఎంఎస్సీ డిగ్రీ పొందే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపట్టిన వివిధ సం స్కరణలలో బాగంగా ఈ ఒప్పందం ద్వారా విద్య, పరిశోధన విభాగాల్ని ప్రముఖ అంతర్జాతీయ సంస్థలతో అనుసంధానించి సంయుక్త పరిశోధనలు చేపట్టే అవకాశం కలుగుతుందని ప్రొఫెసర్ జానయ్య వెల్లడించారు. ఈ సంయుక్త డిగ్రీ కోర్సులో ఇప్పటికే 25 మంది విద్యార్థులు చేరారని, త్వరలో మరో 10 మంది చేరడానికి సిద్ధంగా ఉ న్నారన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో ఈ కోర్సును నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ప్రయోగ శాలలు, పరిశోధన విభాగాల సందర్శన :**

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉ న్నతాధికారుల బృందం వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలోని వివిధ అధునాతన ప్రయోగశాలలను, పరిశోధన విభాగాలను సందర్శించిం ది. వ్యవసాయ రంగంలో అగ్రి రోబోటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత పరిశోధనలకు సంబందించి కూడా రెండు విశ్వవిద్యాలయాల మధ్య అవగాహన కుదిరిందని అలాస్ జానయ్య వెల్లడించారు. వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం పర్యటనలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తో పాటు డీన్ అగ్రికల్చర్ డాక్టర్ కె. ఝాన్సీరాణి, పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠీ బలరాం, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ సీహెచ్ వేణుగోపాల్ రెడ్డి, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ టెక్నాలజీ డీన్ డాక్టర్ కేవీ రమణారావు, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కేబీ ఈశ్వరీలు పాల్గొన్నారు. వారికి వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రెసిడెంట్ జార్జ్ విలియం, ఏఓ, పీఆర్ వీసీ ప్రొఫెసర్ ఇయాన్ అండర్సన్ (రీసెర్చ్ అండ్ ఎంటర్ప్రైజ్), పీఆర్ వీసీ (ఎడ్యుకేషన్ పార్టనర్షిప్ అండ్ క్వాలిటీ) డాక్టర్ నిఖోలస్ ముర్డోక్ లు స్వాగతం వలికి వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలో చేపడుతున్న విద్యా, పరిశోధన ల గురించి వివరించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608